News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :328 | ఖమ్మం | గురువారం జనవరి 8, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఈ గాలి.. ఈ నీరు.. గందరగోళం..

## కాలుష్య కాసారంలా భాగ్యనగరం.. ఏక్యూఐలో 354గా నమోదు


- ఇబ్బంది పడుతున్న చిన్నారులు, వృద్ధులు
- వాహనాల కాలుష్యానికి తోడైన ఫ్యాక్టరీల వ్యర్థాలు
- గాలిలో తేమ కణాలు పేరుకు పోవడంతో అవస్థలు
- శ్వాసకోశ వ్యాధులు, తల తిరగడం, వాంతులతో సతమతం
- పడిపోతున్న గాలి నాణ్యత



నవాబులు నిర్మించిన ముత్యాల నగరం కాలుష్య కాసారంలా మారింది. ఇక్కడి గాలి, నీరు అంతా కాలుష్యమయంగా మారింది. పెరుగుతున్న వాహనాల రద్దీ, మానవ తప్పిదాలు, కాలుష్య కారకాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా హైదరాబాద్ లో గాలి నాణ్యత పడిపోతున్నది. ఏటా పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా వాహనాలపై నియంత్రణ లేకపోవడంతో హైదరాబాద్ కాలుష్య నగరాల జాబితాలో చేరిపోయింది. నిత్యం ట్రాఫిక్ రద్దీ ఉండే బెంగళూరు, చెన్నై నగరాలు హైదరాబాద్ కంటే మెరుగ్గా ఉన్నాయి.

ఓ వైపు ఢిల్లీలో డేంజర్ బెల్స్ మోగుతూనే ఉన్నాయి. అక్కడి గాలి నాణ్యత పడిపో యిందని, వరుసగా రెండు రోజులు కూడా ఉండలేక పోతున్నానని సాక్షాత్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పార్లమెంటు వేదికగా నే వెల్లడించడం సంచలనం రేకెత్తించింది. ఈ క్రమంలో కాలుష్యనియంత్రణకు బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ పరిస్థితిలో ఏ మాత్రం మార్పు రావడం లేదు. బీఎస్ 6 దాటిన వాహనాలనే నగరంలోకి అనుమతిస్తున్నారు. ఇందుకోసం తనిఖీలు చేస్తున్నారు. ఉదయంపూట మరీ ఎక్కువగా ఉంటోంది. ప్రధానంగా శీతా కాలంలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది.

వివరాలు 2లో..



# కొత్త పార్టీ మనుగడ కష్టమే

### కవిత పార్టీపై మండలి ఛైర్మన్ గుత్తా
### తెలంగాణలో ఆ స్పేస్ లేదనిపిస్తోందని వ్యాఖ్య

- పార్టీ పెట్టినా నిలబెట్టుకోవడం ఈజీ కాదు
- నియోజకవర్గాల డీలిమిటేషన్పై స్పష్టత లేదు
- కాలుష్యం కట్టడి కోసమే హిల్ట్ పాలసీ
- మీడియాతో చిట్ చాట్లో సుఖేందర్ రెడ్డి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయటం, ఆమె నూతన పార్టీని స్థాపించనున్నట్లు ప్రకటించటంపై తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కవిత తనను కలిసి విజ్ఞప్తి చేయడంతో రాజీనామాను ఆమోదించినట్లు తెలిపారు. భావోద్వేగంతో రాజీనామా చేసిన సందర్భాలలో కొంతకాలం వేచి చూస్తామని ఆయన అన్నారు. కవిత విషయంలోనూ అదే జరిగిందని పేర్కొన్నారు.

కవిత నూతన పార్టీ ఏర్పాటు ప్రకటనపై ఆయన స్పందిస్తూ, రాష్ట్రంలో కొత్తగా పార్టీలు పెట్టవలసిన అవసరం లేదని అన్నారు. కొత్త పార్టీ వచ్చినా మనుగడ సాగించడం కష్టమని అభిప్రాయపడ్డారు. గతంలో అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని గుర్తు చేశారు. ఏ ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపడతారనే దానిపై స్పష్టత లేదని ఆయన అన్నారు. జనాభా ప్రాతిపదికన జరిగినా దక్షిణాది రాష్ట్రాలకు నష్టమే వాటిల్లుతుందని అభిప్రాయపడ్డారు. హిల్ట్ పాలసీ గురించి మాట్లాడుతూ, ఈ విధానం ద్వారా ఎవరికీ ఎలాంటి నష్టం జరగదని హామీ ఇచ్చారు. కాలుష్యం నివారణకు పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నిర్ణయిం తీసుకుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడాన్ని గుత్తా సుఖేందర్ రెడ్డి తప్పుబట్టారు.

### పవన్ జాగ్రత్త.. వైఎస్సార్‌లా

# చనిపోతావ్

- పవన్ కల్యాణ్‌పై కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు
- తాను ప్రార్థిస్తే వైఎస్సార్‌లా మరణిస్తారని హెచ్చరిక
- గద్దర్‌ది సహజ మరణం కాదు.. హత్యేనని ఆరోపణ
- వెనిజువెలా అధ్యక్షుడి కిడ్నాప్‌పై మోదీ మౌనాన్ని ప్రశ్నించిన పాల్



ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ శాపనార్థాలు పెట్టారు. "పవన్ కల్యాణ్ జాగ్రత్త. నేను

వివరాలు 2లో..

# కుక్క ఏ మూడ్ లో ఉందో ఎవరూ ఊహించలేరు

- వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు
- కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న

వివరాలు 2లో..



జూరాల ఆధారంగా చేపడుతున్న ఫ్లడ్ ఫ్లో కెనాల్, కల్వకుర్తి ఫేజ్-2, కోయిల్ కొండ-గండీడ్ లిఫ్ట్, రేలంపాడు, గట్టు తదితర 16 ప్రాజెక్టులను అడ్డుకోవాలని ఫిర్యాదు ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టినా అక్రమ ప్రాజెక్టులంటూ వితండవాదంఇవికాకుండా మరో 42 ప్రాజెక్టులూ చేపడుతున్నారని ఆరోపణవరద జలాలపై ప్రాజెక్టులే లేకున్నా.. అక్రమంగా ఏపీ ప్రాజెక్టుల నిర్మాణంమన ప్రాజెక్టులపై మాత్రం అడుగడుగునా చంద్రబాబు అక్కసు ఒక్క పాలమూరు-రంగారెడ్డిని అడ్డుకునేందుకే 2015 నుంచి 2017 వరకు 5 లేఖలు.

# ముందు నీతులు.. వెనుక గోతులు!..

## తెలంగాణ ప్రాజెక్టులు ఆపాలంటూ ఏపీ లేఖలు

### తెలంగాణ ప్రాజెక్టులు ఆపాలంటూ కేంద్రానికి డిసెంబర్‌లోనే ఏపీ లేఖలు



నదీ జలాల విషయంలో ఏపీ రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నది. ఓవైపు అక్రమంగా వరద జలాలను తరలించుకుపోతూనే.. మరోవైపు అష్యూర్డ్ వాటర్స్ మీద తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులపై కేంద్రానికి ఫిర్యాదులు చేస్తున్నది. నీళ్ల విషయంలో తాను తెలంగాణకు ఏనాడూ అన్యాయం చేయలేదని, అక్కడి ప్రాజెక్టులను అడ్డుకోలేదని, కలిసి ముందుకు పోదామని ఓపక్క చెబుతున్న ఏపీ సీఎం చంద్రబాబు..

వివరాలు 2లో..

### ఉచితంగా స్నాక్స్: పదో తరగతి విద్యార్థులకు

# రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్



హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతోన్న టెన్త్ స్టూడెంట్స్‌కు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు సాయంత్రం వేళ ఉచితంగా స్నాక్స్ అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ బుధవారం (జనవరి 7) ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 16 నుంచి

వివరాలు 2లో..

# బీఆర్ఎస్‌కు అధికారం ఇక కల..

## ముందు మీ ఇంటి సమస్యలు చక్కబెట్టుకో

# కేటీఆర్‌కు పొంగులేటి కౌంటర్



: మళ్లీ అధికారంలోకి వస్తానని కేటీఆర్ కలలు కంటున్నాడు.. కానీ బీఆర్ఎస్‌కు అధికారం ఇక కలేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం పర్యటనలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు పొంగులేటి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రభుత్వానికి రెఫరెండం అని ఓటమిపాలయ్యారు.. మళ్లీ ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికలు సెమీ ఫైనల్ అంటున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్

వివరాలు 2లో..

# కమీషన్లకు కక్కుర్తి పడుతున్న ముగ్గురు మంత్రులు

- ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు సర్పంచ్ ఎన్నికలు జరిగాయని వెల్లడి
- బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని వెల్లడి



ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

వివరాలు 2లో..

# ఈ గాలి.. ఈ నీరు.. గందరగోళం..

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ లోనూ గాలిలో తేమ కణాలు పేరుకుపోవడం.. వాహనాల కాలుష్యం.. బాలానగర్, జీడిమెట్ల, తుక్కుగూడ, హకీంపేట, పటాన్ చెరు, ఐడీఏ బొల్లారం, కూకట్ పల్లి, నాచారం తదితర పారిశ్రా మిక ప్రాంతాల్లోని పరిశ్రమల నుంచి వచ్చే జల, వాయు కాలుష్యం కారణంగా ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. జనవరి మొదటి వారం నుంచి ఈ సమస్య తీవ్రమైంది. ఆస్పత్రుల్లో చేరుతున్న వారిలో వృద్ధులు, చిన్నారులు ఎక్కువగా ఉంటున్నారు. చాలా మంది పసికందుల కు నెబ్యులైజర్స్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్ప డుతోందని పిల్లల వైద్యులు చెబుతున్నారు. ప్రధానంగా అస్తమా రోగులు అనేక అవస్థల పాలవుతున్నారు.

**పారిశ్రామిక ప్రాంతాలు**

బాలాపూర్
కూకట్పల్లి
పటాన్చెరు
జీడిమెట్ల
బాలానగర్
బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా
సనత్నగర్
తార్నాక

**వాహన కాలుష్యం**

సికింద్రాబాద్
మెహదీపట్నం
అమీన్ పూర్
మాదాపూర్
గచ్చిబౌలి (కొన్నిసార్లు)
బంజారా హిల్స్,
జూబ్లీహిల్స్

**నిర్మాణాల కారణంగా..**

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,
శేరిలింగంపల్లి తదితర ప్రాంతాలు

**ఢిల్లీలో అలర్ట్**

**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర చలి, దట్టమైన పొగమంచు పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఉత్తర భారతంలో కోల్డ్ వేవ్ ప్రభావంతో నగరంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ఘనమైన ఫాగ్ ఏర్పడుతుండటం తో సాధారణ జీవనం దెబ్బతింటోంది. నిన్న ఢిల్లీ ఈ ఏడాది తొలి 'కోల్డ్ డే'ను నమోదు చేసుకుంది.

కనిష్ఠ ఉష్ణోగ్రత 8.6 డిగ్రీల సెల్సియస్గా నమోదవగా, గరిష్ఠ ఉష్ణోగ్రత 15 డిగ్రీల వద్దే ఉండనుందని ఐఎండీ తెలిపింది. ఉదయం వేళల్లో తేమ స్థాయి 95 శాతానికి చేరుకోవడంతో చలి తీవ్రత మరింత పెరిగింది. అటు వాయు కాలుష్యం కూడా ఆందోళనకర స్థాయిలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం ఇవాళ ఢిల్లీ సగటు ఏక్యూఐ 336గా నమోదై 'వెరీ పూర్' కేటగిరీలోకి చేరింది.

నెహ్రూ నగర్లో ఏక్యూఐ 360గా నమోదు కావడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చలి, పొగమంచు ప్రభావంతో ఢిల్లీకి పొరుగు గౌతమ్ బుద్ధ నగర్ జిల్లాలో అధికారు లు జనవరి 10 వరకు 8వ తరగతి వరకూ అన్ని పాఠ శాలలకు సెలవులు ప్రకటించారు. జనవరి 10 వరకు తెల్లవారుఝామున పొగమంచు కొనసాగుతుందని ఐఎండీ హెచ్చరించింది.

# ముందు నీతులు.. వెనుక గోతులు!..

- మొదటి పేజి తరువాయి

మరోపక్క కృష్ణా బేసిన్?లో స్టోరేజీ పెంచుకునేందుకు తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వ్యతిరేకంగా కేంద్రానికి లేఖలు రాయడం చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడో ప్రారంభించిన కల్వకుర్తి లిఫ్ట్ స్కీమ్, కోయిల్ సాగర్, జూరాల ఫ్లడ్ ఫ్లో కెనాల్ సహా16 ప్రాజెక్టులను ఆపాలంటూ కేంద్ర జలశక్తి శాఖ, కృష్ణా బోర్డు, సెంట్రల్ వాటర్ కమిషన్(సీడబ్ల్యూసీ)కు నిరుడు డిసెంబర్ 5న ఏపీ లేఖలు రాయగా.. అవి తాజాగా బయటపడ్డాయి. అంతేకాదు.. పాలమూరుఉరంగారెడ్డి ప్రాజెక్ట్, డిండి, భీమా, భక్తరామదాసు సహా మరో 42 ప్రాజెక్టులను అడ్డుకోవాలంటూ 2021 నుంచి 2024 వరకు రాసిన లేఖలనూ వీటికి జత చేయడం గమనార్హం. గతంలోనూ పాలమూరుఉరంగారెడ్డిని అడ్డుకోవడానికి 2015 నుంచి 2017 వరకు చంద్రబాబు 5 లేఖలు రాసి రాష్ట్ర ప్రయోజనాలకు గండికొట్టేందుకు యత్నించారు.

ఆ జీవోపై అభ్యంతరాలు..ఉమ్మడి నల్గొండ, మహబూబ్?నగర్, రంగారెడ్డి, వరం గల్, ఖమ్మం జిల్లాల్లో సాగుతో పాటు హైదరాబాద్?కు తాగునీటికి16 ప్రాజెక్టులను చేపట్టేలా నిరుడు సెప్టెంబర్ 16న రాష్ట్ర ప్రభుత్వం జీవో 34ను జారీ చేసింది. ఆయా ప్రాజెక్టుల డీపీఆర్?ల తయారీకి అధికారులకు ఆదేశాలిచ్చింది. అయితే, అవన్నీ అక్రమ ప్రాజెక్టులంటూ కేంద్రానికి రాసిన లేఖల్లో ఏపీ పేర్కొంది. ఎవరి అనుమతులూ లేకుండానే ఏపీలో కొత్త ప్రాజెక్టులను చేపడుతున్న పొరుగు రాష్ట్రం.. ఉమ్మడిరాష్ట్రంలోనే ప్రతిపాదించినవి, అప్పటికే ప్రారంభమైన మన ప్రాజెక్టులను సైతం అక్రమ ప్రాజెక్టులంటూ అభ్యంతరాలు చెబుతోంది.

ఉమ్మడి ఏపీలో చేపట్టిన ప్రాజెక్టులైనా.. సీడబ్ల్యూసీ అనుమతులు రాకుంటే, టెక్నికల్ అడ్వైజరీ కమిటీ అనుమతులు ఇవ్వకుంటే వాటిని కొత్త ప్రాజెక్టులుగానే పరిగణించాలంటూ వాదిస్తున్నది. రాష్ట్ర విభజన జరిగాక పాలమూరుఉరంగారెడ్డి, డిండి సహా 42 కొత్త ప్రాజెక్టులను చేపట్టిందని, దీనిపై కృష్ణా బోర్డుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఏపీ కొర్రీలు పెట్టింది. తాజాగా నిరుడు16 కొత్త ప్రాజెక్టులకు జీవో జారీ చేసిందంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. మనం హక్కుగా కట్టుకునే ప్రాజెక్టులతో.. ఏపీ అక్రమంగా కట్టుకుంటున్న ప్రాజెక్టులకు నష్టం కలుగుతుందని వాదించడం గమనార్హం.

**తాను పెంచుకుంటూ.. మనకు గండికొడుతూ**

తెలంగాణకు నీళ్ల విషయంలో ఉమ్మడి పాలకులు అన్యాయమే చేశారు. కృష్ణా బేసిన్?లో కనీసం స్టోరేజీ రిజర్వాయర్లను నిర్మించలేదు. అదేసమయంలో రాయలసీమలో 350 టీఎంసీలకుపైగా స్టోరేజీ రిజర్వాయర్లను నిర్మించుకున్నారు. శ్రీశైలానికి గండికొట్టేలా పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచుకున్నారు. ముచ్చుమర్రి, వెలిగొండ, హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులనూ చేపట్టారు. పోతిరెడ్డిపాడు నుంచి టీఎంసీల కొద్దీ జలాలను తన్నుకుపోయేందుకు ఎస్ఆర్ఎంసీ లైనింగ్ పనులు చేపట్టారు. ఇవన్నీ చాలవన్నట్టు రాష్ట్ర విభజన జరిగాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఏపీ ముంగటేసుకున్నది. తాజాగా గోదావరి నీళ్లకు ఎసరు పెట్టింది. పోలవరంఉనల్లమలసాగర్ పేరిట వరద జలాలను తన్నుకుపోయి మన వాటాకు ఎగనామం పెట్టే కుట్రలకు తెరలేపింది. వరదజలాల ఆధారంగా ప్రాజెక్టులు లేకపోయినప్పటికీ.. సముద్రంలో కలిసే నీళ్లనే వాడుకుంటామంటూ మోసపూరిత కబుర్లు చెబుతున్నది. అవన్నీ సక్రమమైన ప్రాజెక్టులన్నట్టుగా ఏపీ చెప్పుకుంటున్నది.

**మనవి అన్నీ అక్రమ ప్రాజెక్టులట..**

కృష్ణాలో దశాబ్దాలుగా అన్యాయం జరుగుతున్న తెలంగాణకు.. న్యాయం చేసేలా అష్యూర్డ్ వాటర్స్ మీద 350 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగంగానే 16 ప్రాజెక్టులకు డీపీఆర్?లు తయారు చేయాలంటూ నిరుడు సెప్టెంబర్16న ఉత్తర్వులు జారీ చేసింది. అందులో జూరాల ఆధారంగా ఎప్పుడో చేపట్టిన ప్రాజెక్టులే ఉన్నాయి. కానీ, వాటినే ఏపీ అక్రమ ప్రాజెక్టులంటూ అడ్డుకుంటున్నది. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు సీఎంగా ఉన్న 2014 నుంచి 2019 మధ్య కాలంలో అనేకసార్లు వివిధ ప్రాజెక్టు లపై అభ్యంతరాలు చెబుతూ ఆ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. పాలమూరుఉరంగారెడ్డి ప్రాజెక్టును ఆపా లంటూ 2016 ఏప్రిల్ 24న స్వయంగా చంద్రబాబే లేఖ రాశారు. డిండిని కూడా ఆపాలంటూ 2015 జూన్? 11, 2015 ఆగస్టు 1, 2016 ఫిబ్రవరి 8న ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కట్టింది తానేనంటూ చెప్పుకుంటున్న చంద్రబాబే.. ఆ ప్రాజెక్టే అక్రమంటూ 2015 నవంబర్ 7న కేంద్రానికి లేఖ రాశారు. 2017 జనవరి 31, 2017 ఫిబ్రవరి 8న ఎస్సారెస్పీ స్టేజ్1, సీతారామ, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులను అడ్డుకోవాలంటూ రెండు సార్లు ఏపీ కేంద్రానికి లేఖ రాసింది. అదే ఏడాది 2017 మార్చి 19న భక్తరామదాసు లిఫ్ట్?ను ఆపాలని, 2017 ఏప్రిల్ 7న తుమ్మిళ్ల లిఫ్ట్?ను ఆపాలని లేఖ రాసింది. మరోసారి పాలమూరుఉరంగారెడ్డి, భక్తరామదాసు లిఫ్ట్ స్కీమ్?ను ఆపాలంటూ 2017 జులై 1న లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టును నిలుపుదల చేయాలంటూ 2018 జూన్ 13న చంద్రబాబు ప్రభుత్వమే కేంద్రానికి ఫిర్యాదు చేసింది.

ఇందులో కరువు ప్రాంతాలకు నీళ్లందించే పాలమూరుఉరంగారెడ్డి ప్రాజెక్టును ఆపాలంటూ ఒకటి కాదు.. రెండు కాదు ఐదు సార్లు చంద్రబాబు ప్రభుత్వం లేఖలు రాసింది. తెలంగాణకు మేలు చేస్తామని చెబుతూనే.. ఇన్ని అడ్డుపుల్లలు వేసి పాలమూరు ప్రాజెక్టుకు అడ్డుపడ్డది చంద్రబాబు ప్రభుత్వమేనన్న వాదనలకు ఈ లేఖలే బలం చేకూరుస్తున్నాయి. చంద్రబాబు అడ్డుకోవాలని చూసిన ప్రాజెక్టులన్నీ మనం అష్యూర్డ్ వాటర్స్ (నికర జలాల) మీద కట్టుకుంటున్నవేనని నిపుణులు చెప్తున్నారు.

**జీవో 34 ద్వారా తెలంగాణ చేపట్టిన 16 ప్రాజెక్టులు ఇవే..**

రేలంపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కెపాసిటీ 4 టీఎంసీల నుంచి 10 టీఎంసీలకు పెంపు.

గట్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కెపాసిటీ 1.32 టీఎంసీల నుంచి 5 లేదా10 టీఎంసీలకు పెంపు.

25 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు 4 టీఎంసీల నీళ్లు ఇచ్చేందుకు జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఫేజ్ 2.

పులిచింతల ఫోర్?షోర్ నుంచి వేములూరు వాగుపై 0.5 టీఎంసీల సామర్థ్యంతో బొజ్జా తండాఉభీమా తండా లిఫ్ట్ స్కీమ్. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని 3 గ్రామాల్లో ఉన్న 1,380 ఎకరాలకు సాగు నీరందించే ప్లాన్.

మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్? స్కీమ్ సెకండ్ ఫేజ్. 93,531 ఎకరాల అదనపు ఆయకట్టును సృష్టించేలా శ్రీశైలం నుంచి 13 టీఎంసీలను లిఫ్ట్ చేసేందుకు చేపట్టే ఫేజ్ 2లో కెనాల్స్, హెడ్వర్క్స్ పనులు. తాగునీటి కోసం 7.12 టీఎంసీల సరఫరాకు ప్లాన్.

100 రోజుల్లో రోజూ 2 టీఎంసీల చొప్పున 100 టీఎంసీలు తరలించేలా జూరాల ఫ్లడ్ఫ్లో కెనాల్. నల్గొండ, వరంగల్, మహబూబ్నగర్, ఖమ్మం జిల్లాల్లో 11.3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.

మహబూబ్నగర్ జిల్లాలోని కరువు ప్రాంతాలకు సాగు, తాగునీటి కోసం123 టీఎంసీల తరలింపునకు కోయిల్?కొండఉగండీడ్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్. జూరాల ఆధారంగా చేపట్టే ఈ ప్రాజెక్టులో భాగంగా కోయిల్?కొండ రిజర్వాయర్ 45 టీఎంసీలు, గండీడ్ రిజర్వాయర్?35 టీఎంసీలు, దౌల్తాబాద్ రిజర్వాయర్ 43 టీఎంసీలను నిర్మించనున్నారు.

3.30 టీఎంసీల నీటిని వాడుకునేలా కోయిల్?సాగర్ లిఫ్ట్ స్కీమ్ సామర్థ్యం పెంపు. అదనంగా13,500 ఎకరాల ఆయకట్టుకు నీళ్లు.

మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతాల్లో 11,250 ఎకరాలకు నీళ్లిచ్చేలా జయపురం వద్ద ఆకేరు నదిపై 2 టీంఎసీలతో ఆకేరు బ్యారేజ్?

మహబూబాబాద్ జిల్లా విస్సంపల్లిలో ఆకేరు నదిపై 1.2 టీఎంసీల వినియోగానికి బ్యారేజీ నిర్మాణం. 11,799 ఎకరాలకు నీళ్లు.

మహబూబాబాద్ జిల్లా ఏదులపూసపల్లి వద్ద మున్నేరు నదిపై బ్యారేజీ. 13,201 ఎకరాలకు నీళ్లిచ్చేలా 1.3 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం.

మహబూబాబాద్ జిల్లా ముల్కనూరు వద్ద మున్నేరు నదిపై మున్నేరు బ్యారేజీ. 11,871 ఎకరాల ఆయకట్టుకు నీళ్లిచ్చేందుకు 1.2 టీఎంసీలతో బ్యారేజ్

మహబూబాబాద్ జిల్లా ముల్కపల్లి వద్ద 25 నుంచి 35 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్. ?

ఖమ్మం జిల్లా ఏదులచెరువు వద్ద ఆకేరు నదిపై బ్యారేజ్. 13,129 ఎకరాలకు నీళ్లిచ్చేలా1.3 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3.99 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చేలా 35 టీఎంసీల వినియోగానికి ఎస్ఎల్?బీసీ కెనాల్ ఎక్స్?టెన్షన్. రోజూ ఒక టీఎంసీ చొప్పున తరలించేలా నిర్మాణం.

హైదరాబాద్ సిటీతో పాటు రీజినల్ రింగ్ రోడ్ ప్రాంతంలో తాగు నీటి అవసరాల కోసం 30 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు. దేవులమ్మ నాగారం, దండు మైలారం, ఆరుట్లల్లో 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం.

# బతికి ఉన్న గొర్రెలు, మేకల రక్తం తీసి క్లినికల్ ట్రయల్స్ చేస్తున్నారా..?

హైదరాబాద్: హైదరాబాద్ సిటీలో బతికి ఉన్న గొర్రెలు, మేకల నుంచి రక్తం తీసి వ్యాపారం చేస్తున్న మాఫియా గురించి షాకింగ్ నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. గొర్రె ,మేక రక్తం వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్ఎగా తీసుకుంది. కేంద్ర డ్రగ్ కంట్రోల్ ఆధ్వర్యంలో జచీఖ ల్యాబ్శ్రీలో సోదాలు జరిగాయి.హైదరాబాద్ పోలీసులు, స్టేట్ డ్రగ్ కంట్రోల్ అధికారులతో కలిసి సెంట్రల్ డ్రగ్ కంట్రోల్ టీం సోదాలు చేసింది. కాచిగూడలోని జచీఖ ఇంపోర్ట్ ఎక్స్పోర్ట్ కంపెనీలో భారీగా రక్త నిల్వలను గుర్తించింది. వెయ్యి లీటర్ల రక్తానికి సంబంధించిన ప్యాకెట్లను డ్రగ్ కంట్రోల్ అధికారులు సీజ్ చేశారు. రక్తం ప్యాకెట్లను హర్యానాలోని పాలీ మెడికూర్ కంపెనీకి పంపిస్తున్నట్లుగా గుర్తించారు.

గొర్రె, మేక రక్తంతో ఏమి చేస్తున్నారన్నదానిపై మిస్టరీ కొనసాగుతోంది. ఈ రక్తంతో క్లినికల్ ట్రయల్స్ ఏమైనా చేస్తున్నారనే అనుమానాన్ని డ్రగ్ కంట్రోల్ అధికారులు వ్యక్తం చేశారు. జచీఖ ఇంపోర్ట్ ఎక్స్పోర్ట్ కంపెనీ యజమాని నికేష్ పరారీలో ఉన్నాడు. రెండు రోజులుగా నికేష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నికేష్ దొరికితే రక్త సేకరణపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కీసరలోని నిర్మానుష్య ప్రాంతం నుంచి నికేష్ గొర్రెలు, మేకల రక్తాన్ని తెప్పించుకుంటున్న సంగతి తెలిసిందే.



# బీఆర్ఎస్కు అధికారం ఇక కల..

- మొదటి పేజి తరువాయి

ఉప ఎన్నిక, లోకల్ బాడీ ఎలక్షన్స్లో ఓటమి పాలైన బుద్ధి రాలేదని.. కేటీఆర్ ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. అధికారం తర్వాత.. ముందు మీ ఇంటి సమస్యలు చక్కబెట్టుకో అని కేటీఆర్కు చురకలంటించారు. దీపావళి బాంబులు ఏం ఏం పేలుతున్నాయో వాళ్లకు తెలుసని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాళ్లు మాట్లాడే ప్రతిదానికి స్పందించాల్సిన అవసరం లేదన్నారు.

**ఈ నెల 18న మేడారానికి సీఎం రేవంత్: పొంగులేటి**

ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటన ఖరారైందని తెలిపారు. కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని అక్కడే రాత్రి బస చేస్తారని చెప్పారు. 19న సమ్మక్క సారక్క దేవతలకు సీఎం మొక్కలు చెల్లించుకుంటారు.. అనంతరం జాతర పనులు ప్రారంభిస్తారని తెలిపారు. వరంగల్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ధృడ సంకల్పంతో ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో మమునూరు ఎయిర్ పోర్ట్ రాబోతుందని తెలిపారు. మమునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి రైతులను ఒప్పించి భూ సేకరణ చేసిన అధికారులను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# కుక్క ఏ మూడ్ లో ఉందో ఎవరూ ఊహించలేరు

:వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది.ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది.

ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.

### పవన్ జాగ్రత్త.. వైఎస్సార్‌లా

# చనిపోతావ్

- మొదటి పేజి తరువాయి

ఒక్క ప్రార్థన చేస్తే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిలా చనిపోతావు" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.నిన్న హైదరాబాద్, అమీర్‌పేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు గద్దర్‌ది సహజ మరణం కాదని, ఆయన్ను చంపేశారని సంచలన ఆరోపణలు చేశారు. అలాగే వెనిజువెలా అధ్యక్షుడిని అమెరికా కిడ్నాప్ చేయిస్తే, ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని పాల్ ప్రశ్నించారు. తాను ప్రపంచ శాంతి కోసం ప్రార్థిస్తున్నానని, మూడో ప్రపంచ యుద్ధం జరగకుండా అమెరికాలో చర్చలు జరిపినట్లు తెలిపారు.

### ఉచితంగా స్నాక్స్: పదో తరగతి విద్యార్థులకు

## రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్

- మొదటి పేజి తరువాయి

మార్చి 10 వరకు మొత్తం 19 రోజుల పాటు విద్యార్థులకు స్నాక్స్ అందించనున్నారు. స్నాక్స్ కోసం ప్రభుత్వం రూ.4.23 కోట్ల నిధులు మంజూరు చేసింది. కాగా, మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు తెలంగాణలో టెన్త్ ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:50 వరకు ఎగ్జామ్ జరగనుంది.

**టెన్త్ ఎగ్జామ్ షెడ్యూల్:**

మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 18న సెకండ్ లాంగ్వేజ్
మార్చి 23న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్ )
మార్చి 28న మ్యాథ్స్
ఏప్రిల్ 2న సైన్స్ పార్ట్ 1, (ఫిజికల్ సైన్స్)
ఏప్రిల్ 7న సైన్స్ పార్ట్ 2( బయోలాజికల్ సైన్స్)
ఏప్రిల్ 13న సోషల్ స్టడీస్
ఏప్రిల్ 15న: ఒకేషనల్ కోర్స్, ఓఎస్ఎస్ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 1
ఏప్రిల్ 16న ఓఎస్ఎస్ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2

## ఖమ్మంలో బీఆర్ఎస్కు మరో షాక్.. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు



ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. ఈరోజు మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మీ, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## జనవరి 9న జాబ్ మేళా నిర్వహణ ....

## జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్

- **అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లో 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ**

**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -08:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 9న శుక్రవారం ఉదయం 10 గంటలకు మోడల్ రీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్ లో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు 19-30 సంవత్సరాల వయస్సు గల డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఫార్మసిస్ట్ అసిస్టెంట్, అప్రెంటిస్షిప్ పోస్టులకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ అర్హత ఉండి మెడికల్ స్టార్ లో పనిచేసిన అనుభవం ఉన్న గల 19-30 సంవత్సరాల వయస్సు గల యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు.

మొత్తం దాదాపు 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫిట్ జిరాక్స్ కాపీలతో నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమృద్ధిగా అందుబాటులో యూరియా నిల్వలు..

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **అందుబాటులో 10,345 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్**
- **యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -08:**
జిల్లాలో యాసంగి సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 10 వేల 345 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. ఇందులో 83 పిఏసిఎస్ కేంద్రాల్లో 1169.10 మెట్రిక్ టన్నులు, 100 ప్రయివేటు షాపుల్లో 525.70 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు రైతులకు 28 వేల 128 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహణ ... జిల్లా సంక్షమ అధికారిణి వేల్పుల విజేత

**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -08:** నేడు (జనవరి 8న) అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షమ అధికారిణి వేల్పుల విజేత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా స్థాయి ఆటల పోటీల యందు పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫైట్లను ఈ వేడుకలలో అందజేయనున్నట్లు, ఈ వేడుకలలో భారీ సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జిల్లా సంక్షమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మొగిలి పాక గ్రామంలో పారిశుద్ధి వారోత్సవాలు.

- **మత్స్యగిరిగుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సూచన మేరకు.**
- **గ్రామ సర్పంచ్ సమక్షంలో.**



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో పారిశుద్య వారోత్సవాల్లో భాగంగా ముగింపు రోజు సందర్భంగా జీజదీ మరియు డోసర్ సహాయంతో మురికికాల్వలను, చెత్త చెదరం మరియు పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మ నర్సింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి గారు, సర్పంచ్ జడిగె బుచ్చయ్య యాదవ్, ఉప సర్పంచ్ షేక్ సైదులు, వార్డు సభ్యులు గంట భాస్కర్ యాదవ్,మచ్చ ఆండాలు,పబ్బు వెంకట్, పబ్బు శిరీష, మచ్చ సునీత, జక్క పద్మ ,పంచాయతీ కార్యదర్శి మత్స్యగిరి, గ్రామ పంచాయతీ సిబ్బంది,మాజీ ఉప సర్పంచ్ బీమనబోయిన నర్సింహ, దీ=హా అద్యక్షలు బిక్షపతి యాదవ్ మరియు నాయకులు షేక్ అజ్జు. మచ్చ నవీన్,మొగిలిపాక సమంత్, బిమనబోయిన మచ్చేందర్,జడిగే స్వామి, పబ్బు బాలకృష్ణ, మచ్చ స్వామి, షేక్ మౌలానా, జడిగె సత్యరాములు, పాల్గోనడం జరిగింది.

# సీతారామ డీస్ట్రిబ్యూటరీ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి....

- **అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
- **సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్తీ_నాల్ భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -08:** సీతారామ డీస్ట్రిబ్యూటర్తీ_నాల్ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అదనపు కలెక్టర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్తీ_నాల్ పనులకు భూసేకరణపై, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన డిస్ట్రీబ్యూటరీ కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.

సీతారామ ప్యాకేజీ 2 సంబంధించి 12ఎల్-ఆర్ఎం1 మైనర్ కాల్వ ద్వారా కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 12 వేల 454 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందుతుందని, దీనికి సంబంధించి అవసరమైన భూముల సేకరణ కోసం పెనుబల్లి మండలంలో ఎస్.డి.ఆర్. ప్రక్రియ ఫిబ్రవరి 3, 2026 నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

కల్లూరు మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా ఎంజాయ్ మెంట్ సర్వే పురోగతి వివరాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

సీతారామ ప్రాజెక్టు డీస్ట్రీబ్యూటరీ కాల్వలకు సంబంధించి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేసి 45 రోజులు గడువు ముగిసిన తర్వాత భూముల సేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ సభ నిర్వహించి చట్టం ప్రకారం అవార్డు జారీ, తదుపరి చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, సర్వేయర్లు, సంబంధిత మండల తహసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 69వ జాతీయస్థాయి అండర్17 బాలుర కబడ్డీ పోటీలు.



- **క్రీడల్లో గెలుపుఓటములు సహజం, క్రీడా స్ఫూర్తే ముఖ్యం : మంత్రి వాకాటి శ్రీహరి.**
- **గెలుపులో ఆనందాన్ని, ఓటమిలో పాఠాలను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలి : మంత్రి సీతక్క**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 07,** 69వ జాతీయస్థాయి అండర్ఉ17 బాలుర కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు ఉ యువజన సేవల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ తదితరులు ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకాటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు ప్రధాన కూడలి నుంచి సీఎం టార్చ్ ర్యాలీని మంత్రి వాకాటి శ్రీహరి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరి ని ఆకట్టుకుంది.అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి "ఈస్ట్ ఆర్ వెస్ట్ ఉ ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్ ఉ బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ క్రీడా సంభరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అని, మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయని అన్నారు. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని, గెలుపుఉ ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. ఈ పోటీల ద్వారా బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు. వాజపేయి ప్రధానమంత్రి గా వున్న కాలంలో భారత్ఉ పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా "గెలుపుఉఓటములకన్నా మనసులు గెలుచుకొని రావాలి" అన్న సందేశాన్ని గుర్తు చేస్తూ, బయ్యారానికి వచ్చిన క్రీడాకారులు కూడా ఇక్కడి ప్రజల మనసులు గెలుచుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం వారు సుమారు ఆరు నెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపుఉఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తప్పిదాలతో ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా, గెలుపు ఇచ్చే ఆనందాన్ని, ఓటమి ఇచ్చే పాఠాలను జీవితానికి తీస్తుల్లాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా సహకరిస్తోందన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇది మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింతగా పెరుగుతుందని, క్రీడల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మ, క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్దే,సర్పంచ్ చంద్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**జనవరి (07) సీ కే న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
ఈరోజు సిర్గాపూర్ మండల కేంద్రంలోని సాకి చెరువు లోని నీటిని విడుదల చేసిన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు పాటిల్ గారు ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ దాదాపు పది సంవత్సరాల తర్వాత రబీ పంటకు నీరు విడుదల చేయడం జరిగింది, ఈ రబిలొ పంట పండిస్తున్న రైతులకు శు భాకాంక్షలు తెలియజేశారు, ఇదేవిధంగా ప్రతి సంవత్సరం వర్షం బాగా పడి రైతులు రెండు పంటలు పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనీష్ పటేల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆర్ ఐ జాన్సన్, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్ గౌడ్ పంచాయతి సెక్రటరీ నవీన్ ప్రశాంత్ పటేల్ ఉప సర్పంచ్ బిక్షపతి యాదవ్ కృష్ణ ఎస్సీ సెల్ జమీల్ ఆశిక్ వార్డు మెంబర్లు రాజా గౌడ్ లింగం నర్సింలు నాందేవ్ మచ్చేందర్ సుభాష్ పాటిల్ అబ్దుల్ హుస్సేన్ ప్రేమ్ కృష్ణ గౌడ్ బాబు మల్లన్న పటేల్ ప్రవీణ్ గౌడ్ నరసయ్య ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు



**జనవరి 07 సీ కే న్యూస్ చేగుంట** చేగుంట / మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన దౌల్తాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు భాను ప్రసాద్,

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అంబటి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షన్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యఎంపికైనారు.స్వతగా రాజకీయ నేపథ్యమున్న కుటుంబంనుంచివచ్చినఅంబటిసామాజికసేవాకార్యక్రమాల లోముందుండేవాడు.ఉపాధ్యాయ సమస్యల మీద, రిటైర్డ్ ఉపాధ్యాయుల సమస్యల మీదపోరాటాలుచేసినారు .హైదరాబాద్ ధర్నాలతో పాటు జిల్లా కేంద్రాలలో జరిగే ధర్నాల్లో కూడా చురుకుగా పాల్గొనడంతో రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నామినేట్ చేసింది. తన ఎంపికకుసహకరించినటువంటి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మధు గారికి ,ప్రధాన కార్యదర్శి వెంకట నరసయ్య గారికి ,జిల్లా అధ్యక్షులు వై వి గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. రిటైర్ అయినటువంటి పెన్షనర్ సమస్యల మీద తాను దృష్టి పెట్టివాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అంబటి తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 07,** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఐడిఓసి లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు, వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మీదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

## సర్పంచులకు ఘనసన్మానం

● గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి: కేటీఆర్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఇటీవల గ్రామపంచాయతీ ఎనికల్లో గెలిచిన మండలానికి చెందిన తిమ్మినేనిపాలెం,తిర్లాపురం,బొప్పారం గ్రామాల సర్పంచులను బి ఆర్ యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.మంచిపరిపాలనతో ప్రజల మన్నలను పొందాలని,ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందని ఆ అవకాశాన్ని వినియోగించుకుని ప్రజాదరణ సాధించి గ్రామాలను అభివృద్ధి పాటుపడాలని ఆయన సర్పంచులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ మండల నాయకులు మంగిన రమేష్,వెంకటరామయ్య,ఆయా గ్రామాల సర్పంచులు కొమ్ము ప్రభు, చాపలమడుగు వీరబాబు, షేక్ రహమతుల్లా,తిర్లాపురం ఉపసర్పంచ్ గోగుల ధనలక్ష్మ గ్రామ శాఖ అధ్యక్షులు మదార్,గోగుల నరసింహారావు,బండి రామరావు,పోటు నాగేశ్వరరావు,నాదెండ్ల వెంకటేష్, షేక్ జావేద్, శిలార్,వెంకటేశ్వర్లు,తెల్లబోయిన గోపి,ప్రభుధానం,రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో నర్సరీని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రమేష్



**సికే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం అనంతారం గ్రామపంచాయతీ నర్సరీని పంచాయతీ సెక్రటరీ శైలజ తో కలిసి. కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన అనంతరం గ్రామపంచాయతీసర్పంచ్ కోర్సా రమేష్

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు నెంబర్లు చాట్ల రామనాథం పూనం నరసింహారావు గారు. టి ఏ. జోధాబాయి ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి గ్రామ దీపిక లక్ష్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఉద్యమాల్లో భారతగడ్డపై మరో వందేళ్లైనా అగ్రభాగానే ఉంటాం...



సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్_ సాబీర్ పాషా

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 07,** స్వాతంత్రోద్యమం నుంచి పురుడుపోసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లైనా ప్రజాదనరాన తగ్గకుండా అజేయంగా నిలిచిందని, ప్రజా ఉద్యమాలతో భారత గడ్డపై మరో వందేళ్లైనా వన్నె తగ్గనివ్వబోమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్_ సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శతవసంతాళ ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మం నగరంలో జరగనున్న బహిరంగసభ సందర్భంగా చేపట్టిన ప్రచారజాతా బుధవారం చుంచుపల్లి మండలం, గౌతంపూర్ సింగరేణి ప్రాంతానికి చేరుకుంది. ప్రచారజాతా బృందానికి సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. గౌతంపూర్ నుంచి రుద్రంపూర్, రామవరం, కొత్తగూడెం పోస్టాఫీసు మీదుగా చుంచుపల్లి మండలపరిధిలోని విద్యానగర్ వైపాస్ సెంటరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లలో జరిగిన సభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి, ప్రచారజాతా బృందం నాయకులు ఎస్_ సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్లుగా ప్రజలతో మమేకమై ప్రజాపోరాటాల్లో మడమతిప్పబోమని అదే సిపిఐకి బలమన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి అనేక చట్టాలు సిపిఐ పోరాట ఫలితాలేనన్నారు. జిల్లాలో భూపోరాటాలకు నాంది పలికి పేదలకు గూడు కల్పించామని తెలిపారు. పోడు సాగుచేసుకుంటున్న పేదలపక్షన పోరాడి భూములపై హక్కు కల్పించామన్నారు. రైతు, యువజన, విద్యార్థి, మహిళా ఉద్యమాలతో ప్రజలకు మరింత చేరువయ్యామన్నారు. నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదని త్వరలో జరగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయదుందుభి మ్రోగిస్తామని స్పష్టం చేశారు. జాతా సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, శేషగిరిరావు, బందెల నర్సయ్య, డాక్టర్ జయశంకర్, తెలంగాతల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మ కుమారి, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జి.వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, ఫహీమ్, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్యా శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, పాటి మోహన్ రావు, కొత్తూరు రవి, సుధాకర్, వాడే రాములు, నగేష్, గోపికృష్ణ, పెయ్యల రంగారావు, యూసుఫ్, ధర్మరాజు, బండి నర్సింహా, దుర్గ, సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని దోచుకుంటున్నా అంబానీ ఆదాని

● సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా

**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాతిరామ్ నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొనాలి

. జనవరి 18న ఖమ్మంలో సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. సాబీర్ పాషా పిలుపునిచ్చారు జూలూరుపాడు చేరుకున్న సిపిఐ ప్రచార జాతకు ఘన స్వాగతం పలికి ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ప్రధాన సెంటర్లో సభ సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది సభను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వలన ఈ దేశాన్ని అంబానీ ఆదానీలకు నరేంద్ర మోడీ మరింత బలవంతుడిని చేస్తున్నారని ధ్వజమెత్తారు ఈ జిల్లాలో పేద ప్రజలకు పోడు భూమల పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఐ కి ఉందని , దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల



ప్రజలకు సమీకరించి పోరాటాల లో అగ్ర భాగాన నిలిచారని కార్మిక విద్యార్థి రైతు మహిళ యువజన సంఘాలు నిర్మించి దేశ సమైక్యత కోసం పోరాటలు నిర్వహించారని ఖమ్మం జిల్లా కేంద్రంలో 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారెడ్డి పుల్లారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మున్నా లక్ష్మ కుమారి వేల్పుల మల్లికార్జున్ , అజిత్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యల పరిష్కారం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జగన్నాధపురం గ్రామపంచాయతీ ఆఫీసు నందు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామం లో విద్యుత్ సమస్యలు కొరకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు..

ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు. గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు.

జగన్నాధపురం గ్రామ సర్పంచ్ : తాళ్లూరి స్వప్న రమేష్. గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలు. రైతుల పొలంలో ఉన్న లూజు లైన్స్. గ్రామంలో ఇల్లు మీద నుంచి వెళ్లినటువంటి లైన్లను సంబంధించి సమస్యలు అధికారుల దృష్టికి తీస్కుళ్లడం జరిగింది. సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి. జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న రమేష్. వైస్ సర్పంచ్ అలవాల శ్రీదేవి. మత్కే పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగర్జున. వార్డు మెంబర్ తోటకూరి హరీష్. గ్రామ పెద్దలు తన్నీరు పుల్లయ్య. తోటుకూరి నరసింహారావు. తోటకూరి సైదేశ్వ రావు. ఎర్రమల రామనాథం. కొత్తపల్లి రామకోటి. అలవాల నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు కనబడట లేదు



**జనవరి 07 సీ కే న్యూస్ చేగుంట:** మతి స్థిమితం సరిగా లేక వృద్ధురాలు కనబడుట లేదు వివరాల ప్రకారం, చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన, కృష్ణపురం పెంటమ్మ, వయస్సు (62) భర్త సంగయ్య, ఈ వృద్ధురాలు మంగళవారం ఉదయం 5 గంటల సమయం లో ఇంట్లో లేకపోవడంతో ఉదయాన్నే చిన్న కొడుకు ఎల్లం లేచి చూసే సరికి వాళ్ళ అమ్మ కనిపించకపోవడంతో చుట్టుపక్కల ఇద్దరు కుమారులు కలిసి వెతికారు వృద్ధురాలు పాలపిట్ట కలర్ చీరలో ఉంది గుండ్రటి మొఖం, తల్లి ఆచూకీ లేకపోవడంతో బంధు మిత్రులకు కూడా ఫోన్ చేసి విషయం తెలియజేశారు, బంధువుల దగ్గర కూడా లేకపోవడంతో బుధవారం పెద్ద కుమారుడైన, కిష్టాపురం, నర్సింలు, ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, వెంటనే స్పందించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు,

# మాతో బలవంతంగా మాట్లాడించారు







**జనవరి (07) సీ కే న్యూస్ ప్రతినిధి, అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** మా పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మన్ చాలా మంచివారని,మాకు చదువు బాగా చెబుతారని,మాకు తిట్టడం కొట్టడం లాంటివి చేయరని, కొందరు మీడియా వాళ్ళు మరియు మా పాఠశాల ఒక మహిళా ఉపాధ్యాయురాలు మాతో బలవంతంగా ఉపాధ్యాయుడు లక్ష్మన్ గురించి మాట్లాడించారని విద్యార్థులు తెలిపారు. సిర్గాపూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని లక్ష్మన్ అనే ఉపాధ్యాయుడు మీ హాస్టల్ వార్డెన్ కిషన్ నాయక్ సస్పెండ్ కావడానికి మీరే కారణమంటూ, మమ్మల్ని తిడుతూ, కొడుతూ,వేధింపులకు గురిచేస్తున్నాడని మేము మహాన్యూస్ ముందు మాట్లాడినవి చెప్పుడు మాటలని పాఠశాల విద్యార్థులు వాపోయారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ..మేము వద్దు అని వారించిన, మేము మాట్లాడమని బ్రతిమిలాడిన మహాన్యూస్ విలేఖరులు పాఠశాల ఒక మహిళా ఉపాధ్యాయురాలు మాచేత బలవంతంగా మంగళవారం మాట్లాడించారు అన్నారు.ఎమ్మెల్యే మరియు జిల్లా అధికారుల రాకవల్ల హాస్టల్ లో ప్రస్తుతం సమస్యలు తొలగిపోయాయయి, మాకు ఎటువంటి సమస్యలు లేవని,మహిళా ఉపాధ్యాయురాలుకు లక్ష్మన్ అనే ఉపాధ్యాయుడికి పాత గొడవలు ఉండడం వల్ల సమస్యను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఉపధ్యాయురాలు మహాన్యూస్ ను వాడుకున్నారు అన్నారు.తన వ్యక్తిగత సమస్య వల్ల కొత్త సమస్యలు సృష్టించి మాకు ఇబ్బందులకు గురిచేయరాదని, లక్ష్మన్ అనే ఉపాధ్యాయుడు చాలా మంచివాడు అన్నారు.

# పెద్దాయన బాగున్నావా అంటూ వనమావద్దకి కారు దిగివచ్చిన కేటీఆర్

● ఉత్సాహంతో జై కొట్టిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు...

● కేటీఆర్ ని కలిసిన వనమా రాఘవేంద్రరావు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 07,** కొత్తగూడెం తెలంగాణ భవన్లో గెలిచిన టిఆర్ఎస్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రావలసిన ప్రోగ్రాం కమ్మానికి మార్చడంతో టిఆర్ఎస్ నుంచి గెలిచిన కొత్తగూడెం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు కార్యకర్తలతో మాజీ మంత్రి కేటీఆర్ కు స్వాగతం పలకడానికి వెళ్లిన వారికి ఆశ్చర్యకర సంఘటన చోటుచేసుకుంది.. మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు వనమా రాఘవేంద్రరావుని చూసిన కేటీఆర్ కారు ఆపి వారి వద్దకు వచ్చి యోగాక్షమాలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కేటీఆర్. మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ని ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కూసుమంచి వద్ద భారీగా స్వాగతం పలికిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు వనమా రాఘవేంద్రరావు ను ఆప్యాయంగా పలకరించిన కేటీఆర్ బాగున్నారా పెద్దాయన అని కారు దిగి వనమా వెంకటేశ్వర వద్దకు వెళ్లి బాగున్నారా పెద్దాయన అంటూ యోగా క్షమాలు అడిగి తెలుసుకున్న కేటీఆర్. కేటీఆర్ఏ స్వయంగా కారు ఆపి వనమా పెద్దాయన వద్దకి దిగిరావడంతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. జై కేసీఆర్ జై కేటీఆర్ జై వనమా అంటూ ఖమ్మం పట్టణం మారుమోగిపోయింది. దీనితో బి ఆర్ఎస్ లో కొత్త ఉత్సాహాన్ని నింపినట్టు అయింది.

# అనుమతి లేకుండా ఇష్టానుసారంగా, జోరుగా మట్టి తరలింపు





జనవరి 01 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట / మాసాయి పేట మండలం

చెట్ల తిమ్మాయపల్లిలో ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతులు లేకుండా మధ్యాహ్నం సమయంలో గ్రామ శివారులో జెసిబి సహాయంతో ట్రాక్టర్లలో గ్రామంలోని గెస్ట్ హౌస్ లోకి మట్టి తరలిస్తున్నారు. ఉప సర్పంచ్ షేక్ సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో తరలించడం జరుగుతుందని ట్రాక్టర్ డ్రైవర్ తెలిపారు. గ్రామ సర్పంచును వివరణ అడగగా నాకు ఎలాంటి అనుమతి అడగలేదని తెలియజేశారు. వర్షాకాలంలో గెస్ట్ హౌస్ కి పలకలు ఉన్నందున చెరువు యొక్క కాలువ మూయడం జరిగింది. దాని ద్వారా చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ పొలాల్లో కీ వర్షం రావడంతో మట్టి కప్పుపోవడం జరిగింది. రైతులు చాలా తీవ్రత పంట నష్టపోయారు. గతంలో కూడా విచ్చలవిడిగా రాత్రి వేళలో రెవెన్యూ అధికారులకు తెలియకుండా మట్టి తరలించడం జరిగింది. ఇట్టి విషయంపై స్పందించి తగు చర్యలు ఉప సర్పంచ్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు తెలిపారు.

## ప్రొద్దుటూరు గ్రామంలోని అంగన్వాడి స్కూలు పిల్లలకు యూనిఫామ్ పంపిణీ .



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య సందర్శించి స్కూల్లోని చదువుతున్న పిల్లల యోగక్షమాలు అడిగి తెలుసుకొని అంగన్వాడి స్కూల్ లోని ఇద్దరు చిన్నారులకు నూతన అక్షరాభ్యాసం చేయించారు అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కొత్త యూనిఫామ్ ను చిన్నారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ని అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ కు కావలసిన సదుపాయాలన్నీ కల్పిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీ సులోచన శ్రీ ఉమామహేశ్వరి శ్రీ నిర్మల మరియు ఆయాలు స్కూలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ మరియు సిపిఎం పార్టీ నుండి భారీ చేరికలు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :తిరుమలాపురం గ్రామం నుండి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ శ్రీ నామానాగేశ్వరరావు గారు మరియు లింగాల కమల్ రాజ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్ణకంటి నాగేశ్వరరావు, మడిపల్లి నారాయణ, బండి తిరపయ్య మరియు కొమ్ము గోపి బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది

ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఉపసర్పంచ్ గోగుల నాగమణి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోగుల నరసింహరావు, బండి సైదులు మడిపల్లి సైదులు, గోద ప్రసాద్ మరీదు మధు, చింతల రామకృష్ణ, ఐతం రమేష్, ఐతం కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి మండల పరిధిలో చింతకాని మండలం ఎస్ ఐ వీరేందర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో ఘనంగా సత్కరించటం జరిగినది.

ఈ కార్యక్రమానికి. జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న రమేష్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగర్జున. వార్డు మెంబర్ తోటకూరి హరీష్. తన్నీరు పుల్లయ్య. తోటకూరి సైదేశ్వ రావు. సింగు కిషోర్. తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్ పిల్లలకు యూనిఫాంలు అందజేసిన రేపల్లెవాడ సర్పంచ్ అంబికా రాంప్రసాద్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.అంగన్వాడి సెంటర్ లు గర్భిణీ మహిళలకు చిన్న పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు అదేవిధంగా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు యూనిఫామ్ ను అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంధం కృష్ణ అంగన్వాడి టీచర్ కట్ట ఉప్పలమ్మ, ఆశా వర్కర్ పద్మ, ఎస్కే ఈశ్వరమ్మ విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఏజన్సీ ప్రాంత దళితులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.



సీ కే న్యూస్ ప్రతినిధి,వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూహైకోర్టు లో ఉన్న పిటిషన్ పై ప్రభుత్వం వెంటనే స్పందించి 15% రిజర్వేషన్ కల్పించటం పై ఈ నెల 27 లోపు హైకోర్టుకు వివరణ ఇవ్వాలని కోరినారు. ఏజన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులు ఇతర వెనుక బడిన వర్గాలకు త్వరలో జరగబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలు చేయాలని మోదుగు జోగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జులూరుపాడు,జనవరి(07): జులూరుపాడు మండల కేంద్రంలోని,ఏ.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో ఏజన్సీ దళితుల ఐక్యవేదిక హక్కుల సమితి రాష్ట్ర నాయకులు,రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకులు వేల్పుల నరసింహారావు అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో ఏజన్సీ దళితుల రిజర్వేషన్ పెంపు పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోదుగు.జోగారావు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో 1937 లోనే బ్రిటిష్ ప్రభుత్వం దళితులను కొండ గిరిజనులుగా గుర్తించి 5% రిజర్వేషన్ అమలు చేసిందని గుర్తు చేసినారు. భారత దేశానికి స్వాతంత్ర్యం అనంతరం, డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన 15% రిజర్వేషన్ ఏజన్సీ ప్రాంతంలో అమలు జరగపోవడం ఈ ప్రాంతంలోని దళితులకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపినారు.కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత రాజ్యాంగ రిజర్వేషన్ అమలు జరుగుతుందని తెలిపినారు. కానీ ఏజన్సీ ప్రాంతంలో 15% రిజర్వేషన్ అమలు చేయాలని మంత్రులకు,అధికారులకు ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన అమలుకు నోచుకోలేదని అసహనం వ్యక్తం చేసినారు. ధర్నాలు, రాస్తారోకులు, ఎం.ఆర్.ఓ.,ఆర్.డి.ఓ. కలెక్టరేట్ కార్యాలయాలలో ధర్నాలు, వినతి పత్రాలు ఇచ్చి వేడుకున్న,ప్రభుత్వాలు 15% రిజర్వేషన్ అమలు చేయలేదని, అసలు చలించలేదని తెలిపినారు. ఈ తీవ్రమైన అన్యాయం పై గడ్డం.శ్రీరామ్,వేల్పుల. నరసింహారావు సహకారంతో హై కోర్టును ఆశ్రహించగా ఈ నెల 27 లోపు ఏజన్సీ ప్రాంతంలో 15% రిజర్వేషన్ అమలుకై, వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసులు జారిచేసిందని తెలిపినారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హై కోర్టు కు వివరణ ఇచ్చి ,ఏజన్సీ ప్రాంతంలో దళితులకు 15% రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, వచ్చే లోకల్ ఎం.పి.టి., జడ్.పి.టి.సి.ఎన్నికలో 15% రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ విలేకర్ల సమావేశంలో దళిత సంఘాల నాయకులు ఇళంగి. సుందర్ రావు,నాయి బ్రహ్మణ నాయకులు వళ్ళోజీ. రమేష్,బి.సి.సంఘం నాయకులు ముదిగొండ. వెంటప్పయ్య,దళిత సంఘాల నాయకులు ఉబ్బపల్లి. సంజీవరావు, పూర్ణకంటి. కృష్ణయ్య, కారుమంచి.సాయిబ్ తదితరులు పాలుగోన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మిస్ట్ ప్రధాన కార్యదర్శి రాజును సన్మానించిన, చేగుంట మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులు



జనవరి 07 సీ కే న్యూస్ చేగుంట :చేగుంట మండల కేంద్రంలో చేగుంట మెడికల్ ఏరియా అసోసియేషన్ చేగుంట, నార్సింగి, చిన్న శంకరంపేట్ ఉమ్మడి మండలాల మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులు అందరు మంగళవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి చేగుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ మరియు మెదక్ జిల్లా మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు శ్రీ తొడుకునూరి రాజు ను ఘనంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి గజమాలతో సత్కరించినారు . అనంతరం ఉమ్మడి మండలాల కు చెందిన మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులు లలో నూతనంగా జరిగినటువంటి సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికలలో గెలుపొందినటువంటి మిస్ట్ అండ్ రిగ్గిస్టు సోదరులను కూడా శాలువాతో మరియు పూలమాలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోడుపునూరి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 48 వేల మెడికల్ షాపుల కు ఎటువంటి సమస్యలు వచ్చిన తాను ముందు ఉంటానని వారి అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపినారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నచో తన దృష్టికి తీసుకు రాగలరని కోరారు. అలాగే నూతనంగా సర్పంచ్, వార్డ్ నెంబర్ ఎన్నికలలో గెలుపొందినటువంటి మిస్ట్ సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు మీ గ్రామాలలో మంచి అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలను పొందాలని కోరారు. గ్రామంలోని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు తీరుస్తూ మంచి పేరు ప్రతిష్టలు తెలుసుకోవాలని చెప్పారు. సెక్రటరీ లక్ష్మనారాయణ మాట్లాడుతూ మా చేగుంట అసోసియేషన్ నుండి, తెలంగాణ రాష్ట్ర మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రధాన కార్యదర్శిగా తోడుపునూరి రాజు ఎన్నిక కావడం మాకు చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మెడికల్ ఏరియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మనారాయణ, గోపాల్, డాక్టర్ రమేష్, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, అయిత రఘురాములు, సత్యం, ఆంజనేయులు, శ్రీనివాస్, మధు, లక్ష్మణ్, ప్రకాష్, భాస్కర్, రమేష్, రమణ, మధు, బొమ్మ కృష్ణమూర్తి, సోమరాజు, శేఖర్, శ్రీనివాస్ ఉమ్మడి మండలాల మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులు అందరూ పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి ... సర్పంచ్ పర్చ రామచంద్రరావు





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పర్చ రామచంద్ర రావు గారు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం సందర్శించారు.. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.. ప్రతిరోజు టైం టేబుల్ వేసుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని అన్నారు.. పాఠశాలలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ సభ్యులు గుండ్ల బేబీ రాణి,
సోంపోగు రమణమ్మ, గుండ్ల అనిల్ కుమార్, గుండ్ల భద్రమ్మ, కాశిమల కిరణ్ కుమార్ , కాశిమల సరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి కలిసిన నాయకులు లకావత్ గిరిబాబు



సీ కే న్యూస్ ప్రతినిధి,వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరామ్ నాయక్ :
ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సర్పంచుల ఉప సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైరా నియోజకవర్గ స్థితిగతులు, కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలలో ఉన్న వ్యతిరేకత, ముఖ్యంగా రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు, పార్టీ చేస్తున్న పోరాట కార్యక్రమాలు వారికి వివరించినట్లు తెలిపారు. రాబోయే మున్సిపాలిటీ, స్థానిక ఎన్నికలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ పార్టీ గెలుపు కోసం అనుసరించవలసిన వ్యూహాలను కేటీఆర్ సూచించారని, ప్రజా వ్యతిరేకతను ఓటుగా మలుచుకుంటే బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పీటీసీ,ఎంపీటీసీ అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని గిరిబాబు తెలిపారు.

## అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ నారగని రాంబాయి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని సెక్టార్ పరిధిలోని నాగులవంచ గ్రామంలోని గ్రామ సర్పంచ్ నారగని రాంబాయి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం లో చదువుతున్న పిల్లలుకు తెలంగాణ ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ ను పంపిణీ చేయడం జరిగింది. ఆరోగ్య లక్ష్మ కమిటింగ్ కూడా జరిగినది ఈ కార్యక్రమం సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోని సేవలను వినియోగించవలసిందిగా గర్భిణీలు, బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు సూచించినారు. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు నెంబర్లను శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగని రాంబాయి, ఉప సర్పంచ్ అంబటి శరత్ .పంచాయతీ కార్యదర్శి చిరంజీవి,.అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,మణి, కళ్యాణి,ఆశ వర్కర్లు స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ (ఎం) మండలంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలు



సీ కే న్యూస్ ప్రతినిధి,ఆత్మకూర్ యం రిపోర్టర్ శైక్ ఆజీజ్

ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు బాల బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాయుధ పోరాట నాయకులు డా. ఆరుట్ల కమలాదేవి – రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు ప్రారంభించిన భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బంద్రు శోభారాణి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింలు,ఆత్మకూర్ ఎం సర్పంచ్ ధనలక్ష్మ చందర్ గౌడ్ ఆరుట్ల శుశీల దేవి, శ్రీకాంత్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరం



సీ కే న్యూస్ ప్రతినిధి,దఆత్మకూర్ రిపోర్టర్ షేక్ అజీజ్: ఆత్మకూర్ (యం)మండలం సిద్దాపురం గ్రామంలో గత నాలుగు రోజుల నుండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూర్( యం)వారి సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ గుమ్మి.ఉజ్వల రెడ్డి నాలుగు రోజుల నుండి, ఏనుగు సత్యనారాయణ రెడ్డి ఫామ్ హౌస్ లో సుమారుగా 120 మందికి ఉచిత దంత వైద్యం అందించారు.వైద్య శిబిరానికి వచ్చిన వారికి భోజన సదుపాయం కూడా కల్పించారు.

# తిరుమలాపురంలో ర్యాలీ వైద్య శిబిరం

- ఇంకుడు గుంటలు పూల్చడం
- జాతీయ సేవా పథకం





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచ ఆధ్వర్యంలో తిరుమల పురంలో గ్రామ సర్పంచ్ చేపలమడుగు వీరబాబు , మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ జి మల్లయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది, ప్రధాన అంశాలుగా ప్లాస్టిక్ నివారించాలని, ఇంటింటికి మొక్కలు నాటాలని, బాల్యవివాహాలను నిషేధించాలని, యువత డ్రగ్స్ గంజాయి బారిన పడకూడదని నినాదాలతో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోగుల నాగమణి వార్డ్ మెంబర్లు బండి అరుణ ఐతం విజయ యూపీఎస్ మాథ్స్ ఉపాధ్యాయులు ప్రీతం పాల్గొన్నారు

క్యాంపులో వైద్య శిబిరం

మధ్యాహ్నం డాక్టర్ హలీం సిపి ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ముందుగా విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హెచ్ హేమలత జి ఎన్ ఎమ్,

డాక్టర్ శివ జనావాని ప్రాజెక్టు డైరెక్టర్, సోహెల్ డేటా మేనేజర్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అధ్యాపకులు రాంబాబు వేణుగోపాల్ పద్మావతి యశోద సాయి చరణ్ సూరారెడ్డి కొండలు పాల్గొన్నారు

శ్రమదానం ఇంకుడు గుంటలు కూర్చడం

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలో చెత్త తొలగించడం కాల్వల శుభ్రపరచడం మరియు నిన్న తీసిన ఇంకుడు గుంటలకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా గులకరాళ్ళను సేకరించి ఇంకుడు గుంటలను పోర్చుటం జరిగింది

# ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలను ప్రారంభించిన భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు ...

సీ కే న్యూస్ ప్రతినిధి,ఆలేరు ప్రతినిధి షేక్ అజీజ్: డా. ఆరుట్ల కమలాదేవి ఉ రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఉన్నత పాఠశాలల బాలబాలికల ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి...

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు హాజరై జెండా ఊపి క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్‌లో గౌరవ వందనం స్వీకరించారు...

ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ ముద్దుబిడ్డలైన ఆరుట్ల రామచంద్రారెడ్డి ఉ డా. కమలాదేవి దంపతుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ స్మారక క్రీడోత్సవాల ద్వారా బాలబాలికల్లో క్రీడాస్ఫూర్తి, సంఘటిత శక్తి, వ్యూహాత్మక నైపుణ్యాలు పెంపొందిస్తూ విజయాల బాట చూపుతున్న నిర్వహణ కమిటీని అభినందించారు. ఈ మట్టిలోంచే మాణిక్యాల వంటి ప్రతిభావంతులు వెలిసేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఆరుట్ల దంపతుల ఆశయాల బాటలో ముందుకు సాగుతూ, వారి కలలను సాకారం చేసే దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ స్మారక క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు...

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు: శ్రీ కొత్త మహదేవ్ రెడ్డి గారు,

+ఎవీ గ్గానూ ఆత్మకూర్ (యం) కన్వీనర్, ఆరుట్ల స్మారక క్రీడోత్సవాలు.

తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బంద్రు శోభారాణి గారు, మాజీ మంత్రి శ్రీ మోత్కుపల్లి నర్సింహులు గారు, శ్రీ కందుల సత్యనారాయణ గారు ఉ జిల్లా విద్యాశాఖాధికారి, యాదాద్రి భువనగిరి జిల్లా,

శ్రీ పల్లా వెంకటరెడ్డి గారు ఉ మాజీ శాసనసభ్యులు– మునుగోడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,

శ్రీ యానాల దామోదర్ రెడ్డి గారు ఉ సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు, ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మ గారు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...




# గ్రామ సమస్యల పై పట్టు బిగించిన, సర్పంచ్ స్రవంతి



జనవరి 07 (సీ కే న్యూస్ చేగుంట : చేగుంట / చేగుంట పట్టణ కేంద్రం లోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫిక్, వార్డ్ మెంబర్ లు గ్రామ సమస్యలు చెప్పిన వెంటనే స్పందించి, సమస్యలను తెలుసుకొని సానుకూలంగా స్పందిస్తున్నారు. అందులో భాగంగానే చేగుంట నుండి మెదక్ వెళ్లే రోడ్ మార్గం లో రోడ్ కి ఒక ప్రక్కన వర్షం ప్రవాహానికి గుంటలుగా ఏర్పడి దాని వలన వారంలో ఒకరు లేదా ఇద్దరు ప్రయాణికులు రోడ్ మీదికి వాహనాలను ఎక్కించే క్రమంలో జారి కింద పడుతున్నారని తెలుపగానే వెంటనే సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు స్పందించి ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించినారు. ఘటన స్థలంలో మట్టి పోయడానికి,తాత్కాలిక పరిష్కారానికి సానుకూలంగా స్పందించినారు. అనంతరం చేగుంట లోని వ్యవసాయం మార్కెట్ కమిటీ బిల్డింగ్ పనులను పర్యవేక్షించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్, వార్డ్ మెంబర్లు కట్ట శివలక్ష్మ శ్రీనివాస్, మిట్టపల్లి ఎల్లేష్, కటికే రవి, ఆకుల సుఖేందర్ లు, గ్రామస్తులు రామానుజన్, సతీష్, సత్యం, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
- మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై ఎన్నికల సంఘం కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సీ కే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, జనవరి – 08:మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు.

మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షంచగా, ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షంచి మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు.

2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15వ తేదీన విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. అవసరమున్న అన్నిచోట్లా వెబ్ కాస్టింగ్ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా లపై 192 అభ్యంతరాలు రాగా, ఇప్పటికి 129 అభ్యంతరాలను పరిష్కరించినట్లు, మిగులు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉన్న సిబ్బంది డాటాను మునిసిపల్ ఎన్నికల లోను తీసుకోనున్నట్లు అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్, నర్సింహ, రామచందర్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐశ్వర్య గారి దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన -బక్క హేమ్లతండా సర్పంచ్ గుగులోత్ క్రిష్ణ నాయక్



భద్రాది కొత్తగూడెం జిల్లా సీ కే న్యూస్ ప్రతినిధి,

జూలూరుపాడు మండల పిక్ల నాయక్తండా చెందిన గుగులోత్ శ్రీను ఈజ్జి గారి కుమార్తె ఐశ్వర్య గారి మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, బక్క హేమ్లతండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ క్రిష్ణ నాయక్ గారు

ఈ కార్యక్రమంలో మూడ్ రవీందర్ నాయక్, మూడ్ చందు నాయక్, మూడ్ శంకర్ నాయక్, మూడ్ సీతారాం నాయక్, మూడ్ వీరన్న నాయక్, మూడ్ బాలు నాయక్, మూడ్ రవి నాయక్, జాటోత్ వీరన్న నాయక్, మూడ్ మోహన్ నాయక్, పత్తులోత్ మోహన్ నాయక్, పత్తులోత్ నరేష్, శ్రీకాంత్, రాజు, కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీల చేసిన సర్పంచ్ పర్చ రామచంద్రరావు



సీ కే న్యూస్ ప్రతినిధి,,చింతకాని ప్రతినిధి:చింతకాని మండలం చిన్నమండవ ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ పర్చ రామచంద్రరావు మరియు పంచాయతీ పాలకవర్గంతో ఆకస్మికంగా తనిఖీలు చేశారు.. సర్పంచ్ రామచంద్రరావు గారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు, విద్యార్థులకు ప్రశ్నలు వేస్తూ వారి వద్ద నుంచి సమాధానం రాబట్టారు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత మరియు ఉపాధ్యాయులు కిషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ పర్చ రామచంద్రరావు ఉప సర్పంచ్ తంగిరాల మాధవి గారిని శాలువతో ఘనంగా సన్మానించారు .. కార్యక్రమంలో గుండ్ల బేబీ రాణి, సోంపోగు రమణమ్మ, గుండ్ల అనిల్ కుమార్, గుండ్ల భద్రమ్మ, కాశీ మాల కిరణ్ కుమార్,కాశీమాల సరిత, పర్చగాని వెంకటరాములు స్కావెంజర్ మోదుగు పుల్లమ్మ పాల్గొన్నారు...



# లోకల్ టూ గ్లోబల్...

## 'కూసుమంచి' హీరోకి.. అవార్డుల పంట

- చిన్న ఫిల్మ్ కు ఇంటర్నేషనల్ అవార్డులు
- 75 ఇంటర్నేషనల్ అవార్డులందుకున్న 'జాన్' అనే మ్యూజికల్ ఫిల్మ్
- కూసుమంచి కి చెందిన రాజీవ్ సిద్ధార్థ్ కు బెస్ట్ డైరెక్టర్ అవార్డు
- విమ్మర్శకుల ప్రశంసలు అందుకుంటున్న కూసుమంచి కుర్రోడు..






**కూసుమంచి, జనవరి 6:** అతి చిన్న గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన యువకుడి కథ ఇది.. మారుమూల గ్రామానికి చెందిన ఈ యువకుడు సినిమాలో హీరోగా, డైరెక్టర్ గా అంతర్జాతీయ స్థాయి అవార్డులను అందుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నాడు. లోకల్ టూ గ్లోబల్ అనే తీరులో ఆయన ప్రయాణం సాగుతోంది.. హీరోగా మొదటి సినిమాతోనే తన హీరోయిజం చూపించిన ఆ యువకుడు ప్రస్తుతం డైరెక్టర్ గా సూపర్ డూపర్ హిట్ అందుకున్నాడు.. ఆయన తీసిన మొదటి మ్యూజికల్ ఫిల్మ్ కు 75 ఇంటర్నేషనల్ అవార్డులను అందుకున్నారు..ఆ యువకుడు ఎవరు..? ఎందుకు అవార్డులు వచ్చాయి.. ఎన్ని అవార్డులు వచ్చాయో.. పూర్తి వివరాల్లో చూద్దాం..

### చిన్న వయస్సు నుంచే సినిమా రంగం పై మక్కువ

ఖమ్మం జిల్లా, కూసుమంచి గ్రామానికి చెందిన బి. చంద్రు, వినోద దంపతులు వ్యవసాయం సాగు చేసుకుంటూ ప్రస్తుతం కూసుమంచి గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడైన 'రాజీవ్ సిద్ధార్థ్' చిన్న నాటి నుంచి ఖమ్మంలో చదువుకున్నారు. ఎక్స్ లెంట్ కాలేజీలో ఇంటర్ మీడియట్, కిట్స్ కాలేజీలో బిటెక్ పూర్తి చేశాడు. సినిమా రంగంపై మక్కువ పెంచుకున్న రాజీవ్ 20 ఏళ్ల వయస్సులో హైదరాబాద్ వెళ్లి నటనపై ద్రుష్టి సారించాడు. ఈ రంగంపై తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినప్పటికి వారిని ఒప్పించిన రాజీవ్ సినిమా రంగంపై మక్కువతో హైదరాబాద్ లో ఉండిపోయాడు. ముందుగా ప్రముఖ టీవీ ఛానళ్లలో క్రియోటివ్ డైరెక్టర్ గా కొంత కాలం పనిచేశాడు. అమృతం, సింధూరం, సుందరకాండ, ఆరాధన వంటి సీరియల్స్‌కు ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్ లో పని చేశాడు. అలాగే సౌండ్ ఇంజినీరింగ్, డబ్బింగ్ లాంటి టెక్నికల్ డిపార్ట్‌మెంట్లలో కూడా పనిచేశాడు.





### సినిమా నటుడిగా

రాజీవ్ కు చాలా రోజుల తరువాత కొన్ని సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది.. ఎక్స్ ప్రెస్ రాజా, పంతం, దేవదాస్ సినిమాల్లో నటించే అవకాశం రావడంతో సినిమా రంగంలో మంచి గుర్తింపు వచ్చింది.. ఆయన నటన చూసిన సినిమా రంగం హీరోగా అవకాశం కల్పించింది. 'ఏమైపోయావే' సినిమా లో హీరోగా పనిచేశాడు. ఆ సినిమా మంచి సక్సెస్ కావడంతో పాటు మంచి నటన సినిమా రంగంలో మంచి గుర్తింపు పొందాడు. దీంతో మరికొన్ని సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది. కానీ రాజీవ్ కు డైరెక్షన్ పై మక్కవ ఉండటంతో ఆ అవకాశాలను వదిలేసుకున్నాడు.

### 'జాన్' ఫిల్మ్ కు డైరెక్టర్ గా..

చాలా రోజుల తరువాత రాజీవ్ సిద్ధార్థ్ కు డైరెక్టర్ గా మారాడు. జాన్ అనే మ్యూజికల్ ఫిల్మ్ కు దర్శకత్వం వహించాడు. స్వీయ నిర్మాణంలో గడిచర్ల రాంచరణ్ మ్యూజిక్ అందించి, కల్యాణ్ సమి సినిమాటోగ్రఫి లో జాన్ మ్యూజికల్ ఫిల్మ్ కు దర్శకత్వం వహించాడు. 2025 నేషనల్ అవార్డు విన్నర్ వి.వి.ఎన్.ఎస్. రోహిత్ పాడిన పాటలకు అద్భుతంగా ఉన్నాయి. మొదటి ఫిల్మ్ అయినప్పటికి ప్రజల నుంచి సినిమా రంగం నుంచి అద్భుతంగా రెస్పాన్స్ రావడం గమనర్హం. సినిమా రంగంతో పాటు రాష్ట్రపతి, గవర్నర్, రాజకీయ ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాడు రాజీవ్ సిద్ధార్థ్.

### 75 ఇంటర్నేషనల్ అవార్డులు

రాజీవ్ దర్శకత్వం వహించిన "జాన్" కు ఎన్నో అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయి. సుమారు 75 ఇంటర్నేషనల్ అవార్డులతో పాటు, 50 వరకు రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకున్నారు. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ సింగర్, బెస్ట్ నిర్మాత, బెస్ట్ స్క్రీన్ ప్లే, బెస్ట్ మ్యూజిక్ లాంటి ఎన్నో అద్భుతమైన అవార్డులను అందుకుంటున్నారు. క్రౌన్ ఇంటర్నేషనల్ ఫీల్మ్ అవార్డు-2025, నేపాల్ ఇంటర్నేషనల్ ఫీల్మ్ ఫెస్టివల్-2025, నాగాలాండ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఒన్ లైఫ్ ఇంటర్నేషనల్ ఫెల్మ్ ఫెస్టివల్, వరల్డ్ సినిమా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు, గ్లోబల్ ఇండి కెనీ అవార్డ్ లాంటి అనేక ఇంటర్నేషనల్ అవార్డులను జాన్ ఫిల్మ్ తో పాటు డైరెక్టర్, నిర్మాత అయిన రాజీవ్ సిద్ధార్థ్ అందుకున్నారు. దీంతో సినిమా రంగంతో పాటు ప్రముఖులు రాజీవ్ ను, జాన్ మ్యూజికల్ ఫిల్మ్ ను అభినందిస్తున్నారు. అంతే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి మండలంలోని ప్రజలు రాజీవ్ కు ఫోన్ ద్వారా అభినందనలు చెబుతున్నారు.

### తల్లిదండ్రుల ప్రోత్సహంతోనే : రాజీవ్


ఒకప్పుడు హీరోగా "ఏమైపోయావే" సినిమాలో నటించిన నేను, ఇప్పుడు దర్శకుడిగా "జాన్" తో అంతర్జాతీయ అవార్డులు అందుకోవడం నాకు వ్యక్తిగతంగా చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఈ ప్రయాణంలోనా అమ్మానాన్నల ఆశీర్వాదం, మిత్రుల ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేనివి. ఇది నా గమ్యం కాదుడఇది నా కథలో మొదటి అధ్యాయం అనుకుంటున్నాను. మంచి సినిమాలకు దర్శకత్వం వహించి మా ఊరికి, మా జిల్లాకు, మా తల్లిదండ్రులకు పేరు తీసుకోస్తాననే నమ్మకం ఉంది. హీరోగా మరిన్ని సినిమాలు చేసి ప్రజలను మెప్పిస్తానని మాటిస్తున్నాను.


EDITION - 11
WORLD CINEMA INTERNATIONAL FILM FESTIVAL
RESULTS 2026
BEST SCREENPLAY - Drama Film
ECHOES of What Wasn't Said
Teja Gadi Ruleuu
Kodiganti Adhithya
THE REFLECTION
Reehan
Khelana
Ksheera saagara madhanam marmam
Naksha
Naa Telugodu
PAPER BALL
THE LAST BREATH
Naa Telugodu
Best Lyricist
Hideaways Unseen Palau
Sharavati Sangatya
Music Video : JOSH
ECHOES of What Wasn't Said
Humari Adhoori Kahani
Bitti
WHEELS
Gauri Nandkumar Munavalli
Meghparni
Maa Eseche ( মা এসেছে )
Vaathiyar Kuppam
Anbirkuriyaval
Missed Days
Nenjam Marappathillai
VETRAAN
Hum Gaya Nahi Zinda Hai
Pooriya
JAAN
"MAAZI MAAY"
Whatsapp 6289501836 / 8910020547





# అందుకే పవన్ కళ్యాణ్ సినిమాను వదులుకున్నా



ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరు చేయడం, ఒకరి నుంచి చేజారి మరొకరి చేతుల్లోకి ఆ ప్రాజెక్టు వెళ్లడాలు చాలానే చూశాం. అయితే ఆ విషయాలు వెంటనే బయటకు రాకపోయినా సందర్భానుసారంగా కొన్నిసార్లు అనుకోకుండా బయటకు వచ్చేస్తాయి. ఇప్పుడు అలాంటి ఓ విషయమే బయటకు వచ్చింది. గాంఢీవ దారి అర్జున, ఏజెంట్ సినిమాల్లో నటించిన సాక్షి వైద్య విషయంలో కూడా అదే జరిగింది. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ లో ఓ కీలక పాత్ర కోసం మేకర్స్ తనను సంప్రదించారని, తర్వాత కొన్ని కారణాల వల్ల తాను ఆ సినిమాను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. కానీ మీడియాలో ఈ విషయాన్ని తన గత సినిమాలు ఫ్లాపవడంతోనే ఆమెను ఈ సినిమా నుంచి తప్పించారని రాశారని చెప్పుకొచ్చారు.

**నారీ నారీ నడుమ మురారిలో శర్వాకు జోడీగా..**

కాగా ప్రస్తుతం సాక్షి వైద్య ప్రస్తుతం నారీ నారీ నడుమ మురారి మూవీలో శర్వానంద్ కు జోడీగా నటించారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటున్న సాక్షి ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ విషయంలో తనపై వచ్చిన రూమర్లపై స్పందించి, దానిపై అందరికీ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.

**అవేవీ పట్టించుకోను**

ఉస్తాద్ భగత్‌సింగ్ లో కీలక పాత్ర కోసం తనకు అవకాశమొచ్చిన మాట నిజమేనని, కానీ అదే టైమ్ లో తన ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల వేరే ఊరు వెళ్లాల్సి వచ్చిందని, సరిగ్గా అప్పుడే మూవీ టీమ్ రేపటి నుంచి షూటింగ్ స్టార్ట్ చేస్తున్నట్టు చెప్పడంతో డేట్స్ అడ్జస్ట్ చేయలేక ఆ ప్రాజెక్టును వదులుకున్నట్టు తెలిపారు. అయితే ఈ సినిమాను చేయకపోవడంపై వచ్చిన వార్తల్ని తాను పట్టించుకోనని, తన పని తాను చేసుకుంటూ పోతానని, అవేవీ తనను ప్రభావితం చేయలేవని ఆమె చెప్పారు.



**నోరా ఫతేహి గోల్డ్-కాంస్య కార్సెట్ గౌనులో స్టన్స్**



**ఆషికా రంగనాథ్ అద్భుతమైన బీచ్ లుక్‌తో ట్రాపికల్ బ్లిస్‌లో మునిగిపోయింది**

# మూడో సీజన్ కు రెడీ అవుతున్న సూపర్ హిట్ వెబ్ సిరీస్



భాషతో సంబంధం లేకుండా ఓటీటీ ఆడియన్స్ ను ఎన్నో వెబ్‌సిరీస్‌లు విశేషంగా అలరిస్తున్నాయి. అలా 2022లో వచ్చిన తమిళ వెబ్‌సిరీసే సుజల్: ది వొర్టెక్స్. కాథిర్, ఐశ్వర్యా రాజేష్, ఆర్. పార్తిబన్, హరీష్ ఉత్తమన్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. క్రైమ్ థ్రిల్లర్ వెబ్‌సిరీస్‌గా వచ్చిన దీన్ని పుష్కర్- గాయత్రి కలిసి సృష్టించారు.

**మొదటి రెండు సీజన్లకు మంచి రెస్పాన్స్**

అయితే ఇప్పటికే సుజల్ నుంచి రెండు సీజన్లు రిలీజవగా, సౌత్ ఇండియన్ వెబ్ సిరీస్‌ల్లో దీనికి ఆడియన్స్ నుంచి మంచి ఆదరణ దక్కింది. మొదటి రెండు సీజన్లు అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉన్నాయి. ఆల్రెడీ రిలీజైన రెండు సీజన్లకు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ లో మంచి వ్యూస్ తో పాటూ ఆదరణ కూడా సొంతం చేసుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ వెబ్ సిరీస్ గురించి ఇప్పుడో ఇంట్రెస్టింగ్ అప్డేట్ వినిపిస్తోంది.

**సుజల్ మూడో సీజన్ పై వర్క్ చేస్తున్న మేకర్స్**

నిర్మాతలు ఈ వెబ్ సిరీస్ యొక్క మూడో సీజన్ పై వర్క్ చేస్తున్నారని, దానికి సంబంధించిన షూటింగ్ 2026 ఆగస్ట్ నుంచి మొదలవుతుందని చెప్తున్నారు. కాగా దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సుజల్: ది వోర్టెక్స్ మొదటి రెండు సీజన్లకు బ్రహ్మ జి, అనుచరణ్ మురుగయ్యన్, సర్జున్ దర్శకత్వం వహించగా, వాల్ వాచర్ ఫిల్మ్స్ నిర్మించింది. తమిళంతో పాటూ 30 భాషల్లో రిలీజైన ఈ సిరీస్ మంచి సక్సెస్ ను అందుకోవడంతో పాటూ ఎన్నో ఓటీటీ అవార్డులను కూడా సొంతం చేసుకుంది. సామ్ సి.ఎస్ నేపథ్య సంగీతం అందించిన ఈ సిరీస్ తమిళంతో పాటూ తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కాగా, ఈ సిరీస్ కు పుష్కర్- గాయత్రి అందించిన స్క్రీన్ ప్లే మేజర్ ప్లస్ పాయింట్ గా నిలిచింది. సిరీస్ లోని ట్విస్టులు ఆడియన్స్ ను విపరీతంగా అలరిస్తాయి.